ఓటరు జాబితా సవరణను పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి

దశ ఓయూ: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శనివారం HMT నగర్ డివిజన్‌లో పరిశీలించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక బీఎల్ఓలతో కలిసి ఓటరు నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అర్హ ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓటర్లకు దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో HMT నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్‌తో పాటు కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి, అశ్వత్థామ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ యాదవ్, భావన గౌడ్, రవి యాదవ్, కె. శ్రీనివాస్ రెడ్డి, అంజద్ భాయ్, వెంకట్ రెడ్డి, సత్తయ్య యాదవ్, ఖుద్దూస్ ఖాన్, జానీ భాయ్, మునీరుద్దీన్, చిలక నరేష్, బాలు, నిఖిల్ సాయి, తల్లా అశోక్, అయూబ్ భాయ్, రహీమ్ ఖాన్, సమీవుల్లా, అబిద్ షరీఫ్, అవైస్ బాబా, యూసుఫ్, కె. అశోక్, వెంకట్ యాదవ్, అబ్రార్, జూపల్లి ప్రభాకర్, మొయిజ్, కొత్త వెంకటేష్, సల్మాన్, యాసీన్, ఇమ్రాన్, రిజ్వాన్, రజియా సుల్తానా, ఎన్. రాజు, శ్రీకాంత్ గౌడ్, బలరాజ్, షహీద్, ఫసియుద్దీన్, ఖయ్యూం, బొల్లం నరేష్, గడ్డం క్రాంతి, చందు నాయక్, పూర్ణిమ, సుజాత, నందులాల్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చెర్వుగట్టులో అగ్నిప్రమాదం.. బాధితులకు ఎమ్మెల్యే వీరేశం తక్షణ సాయం

దశ, నల్లగొండ: నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చెర్వుగట్టులో జరిగిన అగ్నిప్రమాదంలో దాదాపు 20 చిన్న దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనతో వ్యాపారులు తీవ్ర నష్టపోగా, సమాచారం అందుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఘటనాస్థలికి చేరుకుని బాధితులను పరామర్శించారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన ప్రతి బాధితుడికి ఎమ్మెల్యే వేముల వీరేశం రూ.20 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం తరఫున బాధితులకు తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, అధికారులు వెంటనే నష్టాన్ని అంచనా వేసి అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే స్పందనపై బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్గిల్ అమరవీరులకు ఘన నివాళి.. మిషన్ విద్యార్థులతో కలిసి నివాళులర్పించిన బూడిద రామ్‌రెడ్డి

దశ, హైదరాబాద్: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. మిషన్ విద్యార్థులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో కార్గిల్ యుద్ధ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు కూడా పాల్గొని అమరవీరుల సేవలను కొనియాడారు. దేశ రక్షణ కోసం సైనికులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బూడిద రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్గిల్ వీరుల త్యాగస్ఫూర్తి ప్రతి భారతీయుడికి ఆదర్శమని అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కార్గిల్ అమరవీరులకు మౌనం పాటించి నివాళులర్పించారు. దేశభక్తి గీతాలతో కార్యక్రమాన్ని నిర్వహించి అమరవీరుల సేవలను స్మరించుకున్నారు.

కుందారం గణేష్ చారికి నంది అవార్డు

దశ, ఓయూ: బీసీ సమాజానికి చేస్తున్న సేవల గాను బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కి నంది అవార్డు వరించింది. లెజెండ్ సోషల్ సర్వీస్ సెంటర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ అక్కినపల్లి శ్రీనివాస్ చారి నేతృతంలో ఆదివారం ఎల్బీనగర్ లో నంది అవార్డ్స్ ప్రధాన ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై దేశవ్యాప్తంగా బీసీ సమాజానికి ఎనలేని కృషి చేస్తున్న కుందారం గణేష్ చారి కి నాంది అవార్డుతో సత్కరించి మాట్లాడారు. ఎన్టీ రామారావు ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు పది మంది ముఖ్యమంత్రు లతో విశ్వబ్రాహ్మణుల సమస్యలు, బీసీ సమస్యలపై గల్లి నుండి ఢిల్లీ వరకు గణేష్ చారి పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, సతీష్ చారి, విజయ్ నాయక్, రాజు, శ్యామల, విమల, లక్ష్మి, వరుణ్ గౌడ్ పాల్గొన్నారు.

అర్చకుడి సేవలకు అర్థశతాబ్ది ఘన సత్కారం

❖ *నాచారం మహాకాళేశ్వర ఆలయంలో బృహత్ అన్నప్రసాద వితరణ*

దశ, ఓయూ: నాచారంలోని శ్రీ మహాకాళి సమేత మహాకాళేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వేదాంతం నరసింహమూర్తి ఆలయంలో నిరంతరాయంగా 50 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవల అర్థశతాబ్ది మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో బృహత్ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ప్రధాన అర్చకులు శ్రీ వేదాంతం నరసింహమూర్తిని శాలువాతో ఘనంగా సత్కరించి, వారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ, వేదాంతం నరసింహమూర్తి ఐదు దశాబ్దాలుగా ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక సేవలకు విశేష కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయన సేవలు ఇదే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రధాన అర్చకులు శ్రీ వేదాంతం నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి, పోగుల రమణారెడ్డి, గద్ద యుగేందర్, హరినాథ్ రెడ్డి, ఇంద్రాల స్వామి, నూతనగంటి రాజు, మోర నరసింహారెడ్డి, బాలరాజ్, ప్రతాప్ రెడ్డి, గుండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్‌ను వీక్షించిన నాచారం ప్రజలు

❖ *బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమం*

దశ ఓయూ: నాచారం ప్రాంతంలో బీజేపీ యువమోర్చా నాయకుడు ఎల్లగోని అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని సీనియర్ సిటిజన్లు, స్థానిక ప్రజలతో కలిసి లైవ్‌లో వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగంలోని వివిధ అంశాలను ఆసక్తిగా ఆలకించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లెల నర్సింగ్ రావు, మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాయి గౌడ్, వెంకటేష్ ఎం., జి. యాదగిరి గౌడ్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ సిటిజన్లు ప్రేమ్‌రాజ్, సాయిబాబా, సావిత్రి, సువర్ణతో పాటు స్థానికులు మధుసూదన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, నర్సి రెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమం అనంతరం ప్రధాని ప్రస్తావించిన అంశాలపై పాల్గొన్న వారు పరస్పరం చర్చించుకున్నారు.

భారీ కల్తీ అల్లం పేస్ట్ దందా బట్టబయలు.. పోలీసుల మెరుపు దాడులు

దశ, యాదాద్రి భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో సాగుతున్న భారీ కల్తీ అల్లం పేస్ట్ దందాను పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా భగ్నం చేశారు. సాధారణ వాహన తనిఖీల్లో బయటపడిన కీలక సమాచారం ఆధారంగా కీసరలోని తయారీ కేంద్రంపై మెరుపు దాడులు నిర్వహించి భారీ మొత్తంలో కల్తీ అల్లం పేస్ట్ డబ్బాలు, ముడి పదార్థాలు, యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. రామన్నపేట సెంటర్‌లో ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా వెళ్తున్న ఓ వ్యాన్‌ను ఆపి పరిశీలించారు. అందులో భారీ ఎత్తున అల్లం పేస్ట్ డబ్బాలు ఉండటంతో డ్రైవర్‌ను విచారించగా, కీసరలో అక్రమ తయారీ కేంద్రం నిర్వహిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో వెంటనే పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి కీసరలోని తయారీ యూనిట్‌పై దాడులు నిర్వహించారు. అక్కడ నిబంధనలకు విరుద్ధంగా కల్తీ అల్లం పేస్ట్ తయారు చేస్తున్నట్లు గుర్తించి, భారీగా ముడి పదార్థాలు, తయారైన ఉత్పత్తులు, తయారీ యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అక్రమ దందాను వెలికితీసిన పోలీసుల చర్యలను స్థానికులు అభినందిస్తున్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో మూడు రోజుల 'విత్తన మేళా'

❖ *రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు*

దశ, అబ్దుల్లాపూర్‌మెట్: జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఆదేశాల మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ రైతు వేదికలో ఈ నెల 27 నుంచి 29 జూలై వరకు మూడు రోజుల పాటు "విత్తన మేళా" నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి పల్లవి తెలిపారు. ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ కాలపరిమితి, తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల పంటలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

విత్తన మేళాలో పెసర, కంది, పచ్చజొన్న (PSPY2), వివిధ కూరగాయల విత్తనాలు, పశుగ్రాస విత్తనాలు ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కంపోస్ట్ తయారీకి అవసరమైన ఫాస్ఫేట్ సోలుబిలైజింగ్ బాక్టీరియా (PSB) జీవన ఎరువును కూడా అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీ మంగళవారం రైతునేస్తం 100వ ఎపిసోడ్ సందర్భంగా మండల రైతులు, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యవసాయ పద్ధతులు, ప్రత్యేక కాంటింజెన్సీ ప్లాన్పై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పల్లవి విజ్ఞప్తి చేశారు.

కోదాడ బైపాస్‌పై ఘోర ప్రమాదం..

❖ *డివైడర్‌ను ఢీకొట్టి అగ్నికి ఆహుతైన కారు*

దశ, కోదాడ: సూర్యాపేట జిల్లా కోదాడ బైపాస్‌పై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. విజయవాడ నుంచి యాదగిరిగుట్టకు వెళ్తున్న మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొని పల్టీలు కొట్టింది. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. పోలీసుల వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు యాదగిరిగుట్ట దర్శనానికి కారులో బయలుదేరారు. కోదాడ బైపాస్ వద్దకు చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో కారు డివైడర్‌ను ఢీకొని రోడ్డుపై పల్టీలు కొట్టింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై కారులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసుకురావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వారు బయటకు వచ్చిన కొద్ది క్షణాల్లోనే కారుకు మంటలు అంటుకుని పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. గాయపడిన ఐదుగురిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ భానేష్‌కు ఘన సన్మానం

దశ, మంచిర్యాల: మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన రామగిరి భానేష్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాతరి స్వామి మాట్లాడుతూ, భానేష్‌కు లభించిన బాధ్యత రైతులు, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ఉపయోగపడేలా పనిచేయాలని ఆకాంక్షించారు. రైతుల సమస్యల పరిష్కారంతో పాటు మార్కెట్ కమిటీ సేవలను మరింత మెరుగుపరిచే దిశగా కృషి చేయాలని సూచించారు. తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతుల సంక్షేమం, మార్కెట్ కమిటీ అభివృద్ధే తన లక్ష్యమని భానేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామగిరి మహేష్, ఓబీసీ కోచైర్మన్ బండి లక్ష్మణ్, నాయకులు రమాకాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని భానేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడాలి

❖ చల్మెడ లక్ష్మీనరసింహరావు

దశ, రుద్రంగి: అర్హత గల ప్రతి ఒక్కరి ఓటును కాపాడే భాధ్యత బూత్ ఏజెంట్లు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహరావు అన్నారు. ఓటు హక్కు కల్పించేందుకు విధివిధానాలు రూపొందిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో SIR బూత్ లెవల్ ఏజెంట్లతో ఆదివారం ఆయన సమావేశం నిర్వహించారు. బూత్ లెవల్ ఏజెంట్ల కార్యక్రమంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పోలింగ్ బూత్ ఏజెంట్లు, సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలోని 7 పోలింగ్ బూత్ ఏజెంట్లు, పార్టీ సభ్యులతో చల్మెడ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర, SIR కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులేని విధంగా రూపొందించే అంశాలపై సమగ్రంగా వివరించారు. అలాగే SIR కార్యక్రమంపై ఎలాంటి అపోహలకు తావు లేకుండా, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో బూత్ లెవల్ ఏజెంట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా 'రిజర్వేషన్స్ డే'

దశ, చిన్నాంబావి: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో 'రిజర్వేషన్స్ డే' కార్యక్రమాన్ని ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పృథ్వీరాజ్, జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ రాంచందర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఛత్రపతి సాహు మహారాజ్ బహుజనుల హక్కుల కోసం, రిజర్వేషన్ల సాధన కోసం చేసిన చారిత్రక కృషిని ఈ సందర్భంగా వారు కొనియాడారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పనలో రిజర్వేషన్లు బహుజనుల సమగ్ర అభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. అలాగే, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని, త్యాగనిరతితో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు.

గిరిజన పారిశ్రామికవేత్త భూమి కబ్జా యత్నం..

❖ కమల డెవలపర్స్ ప్రతినిధిపై చర్యలు తీసుకోవాలి..
❖ జాతీయ గిరిజన కమిషన్‌కు ఫిర్యాదు...
❖ ఆల్ ఇండియా ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పి.వి. రమణ డిమాండ్..

దశ, ఓయూ: ముంబైకి చెందిన గిరిజన పారిశ్రామికవేత్త, న్యాయవాది గౌతమ్ నిశాంత్‌కు చెందిన 3 ఎకరాల భూమిని డెవలప్‌మెంట్ పేరుతో కాజేసేందుకు కమల డెవలపర్స్ ప్రతినిధి కాంతిలాల్ గవాయ్ యత్నిస్తున్నారని ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పి.వి. రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బాధితుడు పారిశ్రామికవేత్త న్యాయవాది గౌతమ్ నిశాంత్ తో కలిసి ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు ఎకరాల భూమి డెవలప్ మెంట్ కోసం ఒప్పందం చేసుకొని గత 20 సంవత్సరాలు గడిచిన అభివృద్ధి చేయడం లేదన్నారు. ఇది ప్రశ్నించిన యజమాని గౌతమ్ నిశాంత్ పై దాడికి యత్నిస్తూ, కులం పేరుతో దూషిస్తూ మాఫియాతో చంపిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ముంబై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఈ ఘటనపై జాతీయ గిరిజన కమిషన్(ఎన్సిఎస్టీ) సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని గిరిజన పారిశ్రామికవేత్తల అణచివేతను సహించబోమని, విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. బాధితుడికి న్యాయం జరగకపోతే దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని గిరిజన సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలోగిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్,బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సతీష్, నర్సింహులు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా బుడ్డ సురేష్ ఏకగ్రీవ ఎన్నిక

దశ, చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీజేపీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో పాల్గొన్న 2వ వార్డు కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య, 6వ వార్డు కౌన్సిలర్ ఆలె శ్రీలత చిరంజీవి ఏకగ్రీవంగా బుడ్డ సురేష్‌ను ఫ్లోర్ లీడర్‌గా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం బుడ్డ సురేష్ మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలను మున్సిపల్ కౌన్సిల్‌లో బలంగా ప్రస్తావిస్తూ ప్రజల తరపున పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే దూడల బిక్షం గౌడ్, రమణగౌని శంకర్, ఆలె శ్రీలత చిరంజీవి, పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఉడుగు వెంకటేశం గౌడ్, ఉబ్బు బుచ్చయ్య, కాసుల వెంకటేశం, కడవేరు పాండు, గుండెబోయిన వేణు, పర్నె అంజిరెడ్డి తదితరులు పాల్గొని నూతన ఫ్లోర్ లీడర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

భద్రకాళి ఆలయంలో బీఆర్ఎస్ పూజలు

దశ, మంగపేట: నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ, ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఆమె, పెద్ది సుదర్శన్ రెడ్డికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, త్వరితగతిన కోలుకుని ప్రజా క్షేత్రంలోకి తిరిగి రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల మాజీ పార్టీ అధ్యక్షుడు సనికొమ్ము రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు వేములపల్లి భిక్షపతి, అకుతోట చంద్రమౌళి, రఘు, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, గండి కుమార్, బైకని సాగర్, పైడిమల్ల భాస్కర్, ఉయ్యాల భద్రయ్య, దొడ్డిపెల్లి రఘుపతిలతో పాటు బీఆర్ఎస్ నాయకులు కొనుకటి ప్రశాంత్, సిద్ధు, చంటి, రాజశేఖర్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

నేటి నుంచి రైతు వేదికల్లో విత్తన మేళా: కలెక్టర్ రాహుల్ శర్మ

దశ, భూపాలపల్లి: (జూలై 26): రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు జిల్లాలోని 12 రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం ఈ విత్తన మేళా యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. తక్కువ నీరు - ఎక్కువ లాభం ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని సూచించారు. రైతులు సాంప్రదాయ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే వర్షాభావ పరిస్థితుల్లోనూ నష్టపోకుండా ఆర్థికంగా లాభపడవచ్చని సూచించారు. మేళాలో నాణ్యమైన విత్తనాలు కంది, పెసర, మినుము, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉండనున్నాయి. కాగా విత్తన మేళాలు భూపాలపల్లి - పెద్దాపూర్, ఘన్‌పూర్, రేగొండ, కొత్తపల్లి గోరి - సుల్తాన్‌పూర్, చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల, మల్హార్‌రావు - తాడిచర్ల, కాటారం, మహదేవ్‌పూర్ - బొమ్మాపూర్, మహముత్తారం - బోర్లగూడెం, పలిమెల - గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు వేదికల్లో నిర్వహించనున్నారు. వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయదలచిన రైతులు తమ సమీప రైతు వేదికలను సందర్శించి, అక్కడ అందుబాటులో ఉండే వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సరైన విత్తనాలను పొందాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రైతులందరూ తేదీలు గుర్తుంచుకుని సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిదులను ఆహ్వానించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

కోయ ఆదివాసులపై అటవీ శాఖ దాడి హేయం

❖ మానవ హక్కుల వేదిక డిమాండ్

దశ, అశ్వాపురం: అశ్వాపురం మండలం మనుబోతులపాడు గ్రామపంచాయతీ పరిధిలోని నాగేశ్వరరావు గుంపులో కోయ ఆదివాసులపై అటవీ శాఖ సిబ్బంది విచక్షణ రహితంగా జరిపిన భౌతిక దాడిని మానవ హక్కుల వేదిక తీవ్రంగా ఖండించింది. ఆదివాసీ మహిళల పట్ల అవమానకరంగా ప్రవర్తించి, గాయపరిచిన అటవీ శాఖ అధికారులపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసింది. ఆదివారం హెచ్ఆర్ఎఫ్ ఐదుగురు సభ్యుల నిజనిర్ధారణ బృందం బాధితులను కలిసి వివరాలు సేకరించింది. ఈ సందర్భంగా హెచ్ఆర్ఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య, ఉపాధ్యక్షులు బదావత్ రాజు మాట్లాడుతూ.. పొడియం నాగేశ్వరరావు గుంపులోని 23 కోయ ఆదివాసి కుటుంబాలు గత 30 ఏళ్లుగా పోడు భూముల్లో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాయని తెలిపారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వకపోగా, అటవీ శాఖ టార్గెట్ల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా గిరిజనులను భూముల నుంచి ఖాళీ చేయిస్తున్నారని ఆరోపించారు. ఈనెల 17న ముందస్తు నోటీసులు లేకుండా 30 మంది ఫారెస్ట్ సిబ్బంది జేసీబీలు, లాఠీలతో వచ్చి ప్లాంటేషన్ పేరిట ఆదివాసీల భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. అడ్డుకోబోయిన మహిళలను జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లి, కడుపులో తన్నుతూ దాడి చేశారని, ఈ ఘటనలో ముగ్గురు మహిళలు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారుల తీరుపై ఆగ్రహం ..

దాడిపై ఫిర్యాదు చేసేందుకు అశ్వాపురం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన బాధితుల నుంచి ఫిర్యాదు తీసుకోవడానికి, రిసీవ్డ్ కాపీ ఇవ్వడానికి స్థానిక పోలీస్ అధికారి నిరాకరించడం దారుణమని నేతలు మండిపడ్డారు. అలాగే ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వద్దకు న్యాయం కోసం వెళ్తే..ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చారని, బెదిరింపులకు గురిచేయడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) e ప్రకారం దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు పౌరులకు ఉంటుందని గుర్తుచేశారు. ఆదివాసీ మహిళలను అవమానించి, భౌతికంగా గాయపరిచి, మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించిన అటవీ శాఖ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు చేసుకుంటున్న ఆదివాసులందరికి ప్రభుత్వం శాశ్వత వ్యవసాయ పట్టాలు అందించాలన్నారు. ఆదివాసులు తమపై దాడి జరిగిందని అశ్వాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వబోతే, తీసుకోవటానికి నిరాకరించిన పోలీస్ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా ఎస్ తిరుపతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బదావత్ రాజు, ఖమ్మం జిల్లా కన్వీనర్ ఆదినారాయణ, వి.దిలీప్, సదానందంలు పాల్గొన్నారు.

వైభవంగా తాళ్లగూడెంలో బోనాల సందడి

❖ అంగరంగ వైభవంగా వేడుకలు

దశ, కామేపల్లి: పవిత్ర ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ సంప్రదాయంలో భాగంగా తాళ్లగూడెం గ్రామంలో లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య స్వామిలకు గ్రామ మహిళలు సమిష్టిగా ఆషాఢ మాస బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్తుల ఉమ్మడి సహకారంతో ఈ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సాగాయి. గ్రామంలో పుచ్చకాయల రామకృష్ణ అరుణ దంపతుల తొలి బోనంతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు, డిజే మోతలు, భక్తి పాటల నడుమ గ్రామం మొత్తం కోలాహలంగా సాగాయి. భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలు బోనాలతో ర్యాలీగా బయలుదేరి, గ్రామ శివారులో ఉన్న లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి, స్వామివారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామానికి చెందిన పెద్దమనుషులు పుచ్చకాయల రామకృష్ణ అరుణ, 6వ వార్డు సభ్యురాలు తెల్లబోయిన అరుణ రామ్, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, 2వ వార్డు సభ్యులు పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, నాయకులు ముత్యం రామకృష్ణ, గురుస్వామి పెరుగు అచ్చయ్య, కంపచాటి కృష్ణతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.